ISSN 2582-2411

# దర్శనమ్ ®

రూ. 25/-



ఆధ్యాత్మిక వార్తామాసపత్రిక

ప్టెంబరు-2023

# రుషితుల్యులు బులుసు సూర్యప్రకాశ శాస్త్రి

**1910 సెప్టెంబర్ 10న జన్మించిన బులుసు సూర్యప్రకాశశాస్త్రి 1945లో తెనాలి కేంద్రంగా 'సాధన గ్రంథ మండలి' స్థాపించి మూడు పైసలు (కాణీ), అణా, పావలాలకు కూడ గొప్పగొప్ప ఆధ్యాత్మిక గ్రంథాలను అచ్చువేసి పాఠక లోకానికి అందించేవారు. నాడు ప్రారంభించిన సాధనా గ్రంథ మండలి ఆధ్యాత్మిక యజ్ఞం నేటికీ నిర్విఘ్నంగా కొనసాగుతూనే ఉంది.**

ఇవాళ్ళ ఎంతో వేగవంతమైన జీవితంలో ఆధ్యాత్మిక ఉపశమనం ఎంతో మందికి అవసరం అవుతుంది. 'నేను', - 'నాది' అనే భ్రాంతిలో పరుగులు తీస్తున్న నేటి తరానికి అసలు జీవితార్థం, జీవిత తత్వం, సత్యం చెప్పేందుకు ప్రవచనకారులు, పుస్తకాలు రెండూ కావాలి. గత దశాబ్ద కాలంలో టీ.వీల వలన, మొబైల్ ఫోన్స్ వలన కొంత ఆధ్యాత్మిక ప్రవచనం అన్ని వర్గాలను చేరుతున్నా ఒక నిర్దుష్టమైన మార్గంలో దిక్సూచిలా మనిషిని నడిపించేవి పుస్తకాలేనన్నది నిర్వివాదం.

ఒకప్పుడు ఆంధ్రదేశంలో వావిళ్ళ రామస్వామి అండ్ సన్స్ వారు రామాయణం నుంచి భాగవతం దాకా, గీత, నారద భక్తి సూత్రాలు యోగవాశిష్టం, వంటి అనేక గ్రంథాలు అతి తక్కువ ధరకే ముద్రించేవారు. అలాగే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గీతాప్రెస్ (ఘోరకపూరు) వారు కూడ అతి స్వల్పధరకే ఆధ్యాత్మిక గ్రంథాలు అచ్చువేసేవారు. ఒక్కోసారి వాళ్ళు తాము అచ్చు వేసిన పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసేవారు కూడ. ఇవన్నీ ప్రేరణగా పనిచేశాయి కాబోలు - బులుసు సూర్యప్రకాశ శాస్త్రి 1945లో తెనాలి కేంద్రంగా 'సాధన గ్రంథ మండలి' స్థాపించి మూడు పైసలు (కాణీ), అణా, పావలాలకు కూడ గొప్పగొప్ప ఆధ్యాత్మిక గ్రంథాలను అచ్చువేసి పాఠక లోకానికి అందించేవారు. నాడు ప్రారంభించిన సాధనా గ్రంథ మండలి ఆధ్యాత్మిక యజ్ఞం నేటికీ నిర్విఘ్నంగా కొనసాగుతూనే ఉంది.

అసలు ఈ సాధనం గ్రంథ మండలి స్థాపించిన బులుసు సూర్యప్రకాశశాస్త్రి ఎవరు? వారెందుకు ఈ మహా యజ్ఞానికి శ్రీకారం చుట్టారు? ఎవరెవరిని ఈ యజ్ఞంలో భాగం చేశారు? ఎలా ఆర్థికంగా ఈ సంస్థ నేటికీ మనగలుగుతున్నది? - వంటి విషయాలు తెలియపరచటమే ఈ వ్యాసం లక్ష్యం.

డా. కొప్పరపు నారాయణమూర్తి

సూర్యప్రకాశశాస్త్రి తండ్రి బులుసు సూర్యనారాయణ, తల్లి సోదెమ్మ. వీరి సూర్యనారాయణ, తల్లి సోదెమ్మ. వీరి స్వస్థలం గోదావరి జిల్లా, భట్నవిల్లి. వీరు స్వస్థలం గోదావరి జిల్లా, భట్నవిల్లి. వీరు ద్వితీయ సంతానం. 1910 సెప్టెంబర్ 10న జన్మించారు. తండ్రి ద్వితీయ సంతానం. 1910 సెప్టెంబర్ 10న జన్మించారు. తండ్రి వేద పండితుడు. కనుక తండ్రి వద్దనే ఐదవ యేటనే ఉపనయనమై, ప్రాథమికంగా వేదం, తర్కం, జ్యోతిష్యం, చంధస్సు వంటి వన్ని క్షుణ్ణంగా చదివారు. వీరి తండ్రి నిత్యాగ్నిహోత్రులు, వేద మంత్ర పరాయణులు అవటం వలన చిన్నప్పుడే సూర్య ప్రకాశశాస్త్రికి నైతిక కర్మలను నిష్టతో, మంత్ర యుక్తంగా చేయడం అలవాటు అయింది. ఆ నిష్ట, నియమాన్ని సూర్య ప్రకాశశాస్త్రి తన జీవితం కడవరకూ ఆచరించారు.

సూర్యప్రకాశ శాస్త్రికి బాల్యంలోనే మేనరికం వివాహం జరిగింది. వీరి ధర్మపత్ని పేరు సత్యవెంకట సుబ్బలక్ష్మి. అప్పటికి వీరి ధర్మపత్నికి ఎనిమిదేళ్ళు కూడ నిండ లేదు. తండ్రి తనే విద్యగరపటంకాక, అనేక మంది గురువులు గొర్తి విశ్వనాధశాస్త్రి, జయంతి సత్యనారాయణశాస్త్రి, పార్వతీశ్వర శాస్త్రి వద్ద శిక్షణ ఇప్పించటం వలన సూర్య ప్రకాశశాస్త్రిగారు తూర్పు గోదావరి జిల్లాలో తమ ఊరు చుట్టు ప్రక్కలున్న అనేక ఊళ్ళు తిరుగుతూ (అనంతవరం, అన్నంపల్లె, ముక్తేశ్వరం, పాలగుమ్మి కొమ్మనపల్లి) అనేక వైదిక రంగాలలో విద్య నేర్చి నిష్ణాతులయి నారు. ఆ తర్వాత మద్రాసు యూనివర్సిటీ వారు నిర్వహించే ఉభయ భాషా ప్రవీణ, విద్యా ప్రవీణ వంటి వాటిని పూర్తి చేసి ఉద్యోగార్థం తెనాలి రావటం జరిగింది.

ఆనాటికే తెనాలి ఎంతో మంది వేద పండితుల నిలయం. కుప్పా బైరాగిశాస్త్రి, త్రిపురారిభట్ల వీర రాఘవస్వామి, జమ్ముల మడక మాధవరాయశర్మ, సూరి రామకోటిశాస్త్రి, కావూరి సుబ్బరామయ్య, బొడ్డుపల్లి విశ్వనాధశాస్త్రిలు తెనాలి పాండితీ లోకంలో మణిదీపాలుగా వెలుగొందుతున్నారు. కొందరు ఆత్మ దర్శన సంపన్నులు, యోగుల స్థాయివారు. వారి సాన్నిధ్యంలో,

వారు నడయాడిన ఈ భూమిపైనే తన నివాసం ఉండాలని వారు ఇక్కడే స్థిరపడ్డారు. ఆ ప్రయత్నంలో భాగంగానే గవర్నమెంటు పరీక్షలో ఉత్తీర్ణులై 1939లో ఇక్కడే తాలూకా హైస్కూల్‌లో తెలుగు భాషా పండితుడిగా చేరారు. పదవీ విరమణ వరకూ తెనాలిలోనే వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తెలుగు బోధించారు.

1940 నుంచి 1960 వరకూ వారు పాదయాత్ర చేస్తూ ఉత్తర, దక్షిణ భారత ప్రముఖ పుణ్య క్షేత్రాలన్నీ దర్శించారు. ఆ సమయంలో వీరు ఉత్తరప్రదేశ్‌లోని ఘోరక్‌పూర్‌లో ఉన్న గీతా ప్రెస్ వారి వద్దకు వెళ్ళి వారు పుస్తకాలు ప్రచురించే విధానం, దాని యాజమాన్య పద్ధతుల గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకొన్నారు. అప్పుడే వారికో ప్రేరణ కలిగింది - తాను కూడ తెలుగు భాషలో అలాంటి ప్రయత్నమే చేయాలని. ఆ సంకల్పమే సాధనా గ్రంథ మండలికి బీజం నాటింది. తదనుగుణంగా 1945లో ప్రారంభించారు. తొలుత శంకరాచార్యులవారు రాసిన గ్రంథాలను 'శంకర గ్రంథరత్నావళి' పేరుతో అచ్చు వేయటం ప్రారంభించారు. తర్వాత కంచి పరమాచార్యవారు చేసిన ఉపన్యాసాలను 'జగద్గురువు' బోధలు అంటూ అచ్చు వేశారు. పోతుకూచి శ్రీరామశాస్త్రిగారు రాసిన మంత్ర శాస్త్ర గ్రంథాలు, అలానే వారి గురువులు ఈశ్వర సత్యనారాయణశర్మ రాసిన గ్రంథాలు అచ్చు వేయటం ప్రారంభించారు. వీరు శ్రీకాకుళం అరసవిల్లి వాసి. సూర్యప్రకాశశాస్త్రి అచ్చు వేసేందుకు కావలసిన ధనాన్ని తన సొంత సముపార్జనతో సమకూర్చేవారు. కొంత మేరకు ఆవిధంగా ప్రచురణలు చేశాక, వాటిని చూపి సౌజన్యులైన పండితులను, జమీందారులను, వ్యాపారులను ధన సహాయం చేయమని అర్థిస్తే వారు వీరు సొంత ఖర్చుతో చేస్తున్న ఈ మహాయజ్ఞానికి తమ వంతుగా కూడ కొంత విరాళాలు ఇచ్చేవారు. ఇలా సొంత సంపాదన, దాతల విరాళం కలిపి వారి పుస్తక ప్రచురణ యజ్ఞం అప్రతిహతంగా ముందుకు సాగించారు.

ఆ రోజుల్లో మౌఖిక ప్రచారమే తప్ప, అడ్వర్‌టైజ్‌మెంట్లుండేవి కావు. బులుసు సూర్యప్రకాశశాస్త్రి తన ఈ ప్రయత్నం నిర్విఘ్నంగా కొనసాగడానికి చేయని ప్రయత్నం లేదు. ఒకవైపు తన ధ్యాన, సంధ్యా వందనాది అనుష్టానాలు, అభిషేకాలు, పూజలు, మంత్ర జపం చేస్తూనే మరోవైపు పరమ పూజ్యులైన ఆచార్యులు కంచి, శృంగేరి, పుష్పగిరి నుంచి వేంచేసినప్పుడు వారిని ప్రేమతో తన స్వగృహానికి తొడ్కొని వచ్చి వారికి శుశ్రూషలు చేసి, భిక్ష పెట్టేవారు. అలాగే తను అచ్చువేసిన పుస్తకాలను, వారి ప్రసంగాలను వారికి చూపించి వారి ఆశీస్సులు పొందేవారు. ఇలా పరమాచార్యులైన శృంగేరి, కంచి, పుష్పగిరి పీఠాధిపతులు తమ భక్తులకు సాధన గ్రంథ

మండలివారు అచ్చువేసిన పుస్తకాల గురించి ఒక ముక్క చెప్పటం వలన ఈ సాధనా గ్రంథమండలి ఆనోటా, ఈనోటా పడి ఆంధ్రదేశం అంతా వ్యాపించింది. పలుచోట్ల నుంచి ఆసక్తికలవారు తమకు పుస్తకాలు కావాలని ధనం పంపటం, వారికి పోస్టులో బుక్ పార్సిల్ ద్వారా పుస్తకాలు పంపటం తానే స్వయంగా చేసేవారు బులుసు సూర్యప్రకాశశాస్త్రిగారు.

తను క్రొత్తగా వెలువరచిన ఆధ్యాత్మిక గ్రంథాలను ఎవరైన భక్తులు పరమాచార్యులు దర్శించడానికి కంచి, శృంగేరి, పుష్పగిరి వెళ్తుంటే వాళ్ళ ద్వారా పంపేవారు సూర్యప్రకాశశాస్త్రి. అలాగే ఎవరైనా తెనాలి వారు తెలుగు భక్తులు పరమాచార్యులను దర్శించడానికి వెళ్తే తప్పనిసరిగా వారిని బులుసు సూర్యప్రకాశశాస్త్రి గురించి ఆరా తీసి, వారికి తమ ఆశీస్సులు, ప్రసాదాలు, అక్షతలు పంపేవారు ఆచార్యులు. ఇలా వారికి, పరమాచార్యులకు మధ్య విడదీయలేని ఒక ఆధ్యాత్మిక బంధం ఏర్పడి అది వారి జీవితం చివరికంటా సాగింది.

వీరిని దర్శించడానికి ప్రస్తుతం ప్రముఖ ప్రవచనాచార్యులుగా పేరొందిన గరికపాటి, చాగంటి, సామవేదం షణ్ముఖశర్మ, మాడగుల నాగఫణి శర్మ వంటివారు ఎందరో తెనాలి వచ్చి 'చతుస్సాగర పర్యంతం...' అంటూ ప్రవర చెప్పి కాళ్లు కడుక్కొని లోపలికి వచ్చి వీరి దగ్గర కూర్చుని వీరితో ఆధ్యాత్మిక విషయాలు చర్చించేవారు. వీరి ఆధ్యాత్మికత, వాక్శుద్ధి, పవిత్రత ఏ స్థాయికి వెళ్ళిందంటే వారు నోటితో ఏమని ఆశీర్వదిస్తే అది జరిగేది. అందుకే కామోసు తాడేపల్లి రాఘవనారాయణ శాస్త్రి (చందోలు శాస్త్రిగారు) బులుసు సూర్యప్రకాశశాస్త్రి 'వేదమూర్తులు'గా అభివర్ణించారు. అంతేగాక శంకరులు రాసిన స్తోత్రాలకు (8, 9, 10, 11 సంపుటాలకు) స్వయంగా తాడేపల్లి రాఘవనారాయణ శాస్త్రి గారే టీ.కా సహిత తాత్పర్య రచన చేశారు. వీరివురి మధ్య స్నేహం లౌకికం కాదు. ఆధ్యాత్మికం అనటంలో ఏ సందేహం లేదు.

తన జీతంలో కొంత ఇంటి ఖర్చుకు పోగా, మిగిలి

డబ్బును, దాతలు ఇచ్చిన డబ్బులను, ఎవరైనా సన్మానాలకు పిలిచి ఇచ్చిన డబ్బులను అన్నింటినీ సాధనా గ్రంథ మండలి ద్వారా పుస్తక ప్రచురణ, వితరణకు వారు వెచ్చించారు. సొంతానికి ఏమీ దాచుకోక ఆర్ష విజ్ఞానాన్ని నశించి పోకుండా కాపాడిన కర్మయోగి ఆయన. ఆఖరికి తను రిటైరైనాక వచ్చిన పెన్షన్ రూ. 3000ల్లో కూడ సగం పైగా ఈ పుస్తక ప్రచురణ యజ్ఞానికి వాడేవారు.

దాదాపు నాలుగు తరాల వారి ఆధ్యాత్మిక గ్రంథాలను వారు సాధనా గ్రంథ మండలి ద్వారా ప్రకటించారు. గత శతాబ్దం యోగుల్లో ముఖ్యమైన బెల్లంకొండ రామరాయకవి, తాడేపల్లి రాఘవ నారాయణశాస్త్రి (చందోలు శాస్త్రి), వావిలికొలను సుబ్బారావు, జిల్లెలమూడి అమ్మ, ఇలా ఎందరి గ్రంథాలో లెక్కచెప్పలేం. దాదాపు 250 టైటిల్స్‌ను ఆంధ్రరాష్ట్రం నలుమూలల నుంచి 500 పైగా పుస్తక విక్రేతలు, ఆధ్యాత్మిక భక్తులు నేటికీ వీరి వద్ద నుంచి తెప్పించుకొంటుంటారు అతి తక్కువ ధరకు.

వీరి పుస్తక ప్రచురణలో గొప్పతనం ఏమిటంటే ఒకప్పుడు లెటర్ ప్రెస్ విధానంలో అచ్చయ్యే వీరి పుస్తకాలు నేడు ఆఫ్‌సెట్‌లో కూడ అచ్చు వేస్తున్నారు. అయినా స్వలాభాపేక్షలేకుండా, నష్టం లేకుండా ఎంత ఖరీదు అచ్చుకు అయితే దాని ప్రకారమే పుస్తక ధర నిర్ణయం చేస్తారు. వ్యాపారాత్మకంగా పుస్తకాలు అచ్చు వేసేవారు, తమకు అచ్చు వేసినందుకు అయ్యే ఖర్చుకు రెండు రెట్లు పుస్తకం ధర నిర్ణయిస్తారు. కాని నేటికీ సాధన గ్రంథ మండలి ఈ ఆధ్యాత్మిక యజ్ఞాన్ని లాభాపేక్ష లేకుండా నిర్వహించటం ఎంతో గర్వకారణం. పైగా ఎన్నో పురాతన ఆధ్యాత్మిక గ్రంథాలను నేటికీ వెలుగులోకి తెస్తున్న ఏకైక సంస్థ సాధన గ్రంథ మండలి. అలా సాధన గ్రంధ మండలిని గత 77 సంవత్సరాలుగా స్థిరంగా

నడిచేలా రూపకల్పన చేసిన మహా శిల్పి బులుసు సూర్యప్రకాశశాస్త్రి.

బులుసు వారిని 2004లో అజో-విభో-కందాళం సంస్థవారు రూ. 50,000.00లు ఇచ్చి 'లైఫ్ టైం ఎఛీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. అప్పటికి వారికి 94 వసంతాలు నిండాయి. వారికి 2008లో తన జన్మ దినం తన సంతానంతో జరుపుకోవాలని సంకల్పం కలిగింది. తన సంతానం (ముగ్గురు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు) అందరికీ విషయం తెలియపర్చారు. అంతేగాదు 2009 నాటికి తాను బ్రతకనని, ఇదే తన ఆఖరి జన్మదినమని కూడ తెలిపారు. అలాగే మొత్తం కుటుంబ సభ్యుల మధ్య వారు తన జన్మదినం జరుపుకొన్నారు. చెప్పినట్లేవారు 2009 జన్మదినముకు ముందే తన 99వ ఏట కాలం జేశారు. అంతకు పూర్వమే 1992లో సూర్యప్రకాశశాస్త్రి గారి ధర్మపత్ని కాలంచేశారు. ప్రస్తుతం వీరి మగ సంతానంలో ఒక్కరు మాత్రమే మిగిలారు. వారి పేరు బులుసు హరిశంకరశర్మగారు. వారు, వారి ధర్మపత్ని బులుసు సూర్యప్రకాశశాస్త్రి గారు వెలిగించిన ఈ ప్రచురణ యజ్ఞాన్ని అదేవిధంగా నేటికీ కొనసాగిస్తున్నారు.

తొలుత సూర్యప్రకాశశాస్త్రిగారు శంకర భగవత్పాదులు మొత్తం రచనలకు 25 సంపుటాలుగా తేవాలని సంకల్పించారు. అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ 21 సంపుటాలు తేగలిగారు. వారు కాలం చేశాక వారి పుత్రుడు హరిశంకరశర్మ గారు మిగతా నాలుగు సంపుటాలు వెలుగులోకి త్రెచ్చారు. అంతేగాక దశోపనిషత్తుల్లో ఇప్పటికి ఆరు ఉపనిషత్తులు ముద్రించారు. మిగతా నాలుగు ముద్రణలో వివిధ స్థాయిల్లో ఉన్నాయి. అలాగే బ్రాహ్మసూత్రాలు, భగవద్గీత వంటివి అచ్చువేసి భక్తులైన పాఠకులకు అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం పాత, కొత్త అన్నీ కలిపి 300 దాకా టైటిల్స్ అందుబాటులో ఉన్నాయి.

సూర్యప్రకాశశాస్త్రిగారు సంపాదించినదంతా సంస్థ నిర్వాహణకే ఖర్చు చేయటం వలన వారు జీవిత చరమాంకం వరకూ అద్దె ఇంట్లోనే ఉండేవారు. చివరకు ఆ అద్దె ఇల్లు అమ్మకానికి వచ్చినప్పుడు పలువురు దాతలు కలిసి చేయి వేసి ఆ ఇల్లు సూర్యప్రకాశశాస్త్రి గారికే చెందేలా చూశారు. ఆ పాత ఇల్లు పడగొట్టి ఒక అంతస్థు మేడను నిర్మించి ఇచ్చారు. పైన అన్నదమ్ములు గతించగా మిగిలిన కుటుంబం ఉంటుండగా, క్రింద హరిశంకరశర్మ గారు ఒక చిన్న భాగంలో ఒదిగి ఉంటూ, మిగతా భాగాన్ని ముద్రించిన పుస్తకాల అల్మారాలలో నింపేశారు.

బులుసు సూర్యప్రకాశశాస్త్రిగారు ఎంతో గొప్ప ఆధ్యాత్మిక

సాధకుడు, పండితుడైన తనకూ, తన కుటుంబానికి ఏమీ మిగల్చని ధర్మాత్ముడు. తండ్రి నుంచి ఏవిధమైన ఆస్తిపాస్తులు సమకూరకపోయినా ఉన్నదాంట్లోనే నిరాడంబరంగా జీవిస్తున్న ధన్యజీవి బులుసు వారి కుమారుడు హరిశంకరశర్మ.

మారుతున్న సాంకేతికత, చట్టాలు, న్యాయ సూత్రాలు సరిగ్గా తెలియని హరిశంకరశర్మ అనేక విషయాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసి వస్తున్నది. తన తండ్రి గారి కాలం నుండి తమ కుటుంబానికి ఎంతో ఆప్తుడైన కల్లూరి సూర్యనారాయణ శాస్త్రి (ప్రముఖ హైకోర్టు అడ్వకేటు) సహాయ, సహకారాలతో ప్రస్తుతం తన సంస్థ ముద్రణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిజ్ఞాసులైన ఆధ్యాత్మిక వాదులైన వారు తమ రచనలు సాధన గ్రంథ మండలి వారికి అచ్చుకు ఇవ్వవచ్చు. వారి సొంత ఖర్చుతో అచ్చువేసిన పుస్తకాలను కూడ సాధన గ్రంథ మండలి ద్వారా పదిమందికి అందేలా చూసుకోవచ్చు. ఒకవేళ సాధన గ్రంథ మండలి వారే ఆ ఆధ్యాత్మిక గ్రంథాలను, మంత్ర గ్రంథాలను అచ్చు వేయాలని భావిస్తే కాపీ రైటు హక్కులు సాధన గ్రంథ మండలికి ఇవ్వవలసి ఉంటుంది.

నేటికీ ఆధ్యాత్మిక పరిమళం గుబాళిస్తున్న సాధన గ్రంథ మండలి, బులుసు సూర్యప్రకాశశాస్త్రి గారి కుటుంబం ధన్యులు. ■

---

5వ పేజీ తరువాయి... సంపాదకీయం...

కాస్త విచిత్రంగా అనిపించవచ్చుగానీ, తిరుమల వ్యవహారాలను గమనిస్తున్న వారికి మాత్రం ఇది ఆశ్చర్యకరం కాదని చెప్పవచ్చు. ఇంతకు ముందు తితిదేలో పనిచేస్తూ, అయ్యవారి నిధులతో కొన్న వాహనాల్లో తెల్లమత ప్రార్థనామందిరాలకు వెళ్లి మోకాళ్లపై మొక్కి ప్రార్థనలు చేస్తున్న అన్యమతస్తులెందరో తితిదేలో పని చేస్తున్నారని లోకమంతటికీ తెలుసు. అలాంటివారిని అయ్యవారి సేవలనుంచి తొలగించమని హిందువులు కోరినప్పుడు మాత్రం, అధికారులకు ఈ మతాభినివేశం గురించి తెలియకుండా పోయింది. ఇందుకు ఆలయాల్లో అన్యమతస్తులను తొలగించకుండడంలో హిందువుల నిర్వీర్యతే కారణం తప్ప, తితిదే నిధుల నుంచి జీతాలు తీసుకుంటూ, ఆయన నిధులతో కొనుగోలు చేసిన వాహనాల్లో తెల్లమత ప్రార్థనలకు పోతున్న అన్యమతస్తులది తప్పేం లేదు. వారు తమ భక్తిని స్పష్టంగానే ప్రకటిస్తున్నారు. మా ఆలయాల్లో అన్యమతస్తులు ఉండకూడదు అని హిందువులు పోరాడి వారిని సేవానివృత్తులను చేయించుకోలేక పోవడం మాత్రం వారిలో సహనా పరమతసహనం ఎంతలా పాతుకుపోయిందే తెలిపే వాస్తవం అని చెప్పవచ్చు.

ఇక హర్యానా అల్లర్లలో ఒక మతం వారి చేతికి తుపాకులు, మందుగుండు సామగ్రి విరివిగా పప్పుబెల్లాల్లా ఎలా లభిస్తున్నాయన్న ప్రశ్న దేశభద్రతను గురించి ఆలోచించే ప్రతి ఒక్కరినీ కలవరపరిచేదే. హిందువుల శోభాయాత్రల వంటి కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు ప్రత్యేకంగాను, మామూలు సందర్భాల్లో సర్వసాధారణంగాను జరిగే రాళ్లదాడులకు గాను అంత సులభంగా, అప్పటికప్పుడు రాళ్లు ఎలా దొరుకుతున్నాయన్నది కూడా ప్రశ్నే. పక్కమతం వారి సభలపై, శోభాయాత్రల వంటి వాటిపై రాళ్లు విసరడం వారి ధర్మం వారికి నేర్పుతున్న తొలిపాఠం అని మన్నించి వదిలివేద్దామనుకున్నా, వారికి ఇప్పుడు తుపాకులు కూడా లభించడం మాత్రం కచ్చితంగా అందరూ ఆలోచించాల్సిన అంశమే. ఈ తుపాకుల ఉపలబ్ధి వెనుక ఉన్న మహత్తర శక్తి ఏదో కూడా తెలుసుకోవాల్సిందే. మణిపూర్ రాష్ట్రంలో సైతం దాడులకు పాల్పడుతున్నవారి వద్ద అత్యంత ఆధునికమైన ఆయుధాలు కనబడడం దేశవ్యాప్తంగా ఒక పూర్వసునిశ్చిత ధోరణిలో ఎవరో వీరికి ఆయుధాలు అందిస్తున్నారని తెలుస్తుంది. వారెవరో తెలుసుకోకపోతే రేపు మన వీధిలో జరిగే సంతల్లో కూడా తుపాకులు కనిపించవచ్చు. రేపటినుంచి హిందూ ధార్మిక కేంద్రాలపై, ధార్మిక కార్యక్రమాలపై, శోభాయాత్రలపై రాళ్లదాడులతో పాటు తుపాకి కాల్పులు కూడా జరగడం ఎడారిమతానికి కొత్త సంప్రదాయంగా మారవచ్చు.

ఈ పరిస్థితులకు కారణం ఏమిటి అని అందరూ ఆలోచించాలి. ఇప్పటికే దేశంలో ప్రభుత్వం దృష్టిలో హిందువుల పరిస్థితి ద్వితీయశ్రేణి పౌరుల్లా మారిపోయింది. ఇక ఇష్టారాజ్యంగా తుపాకుల ప్రయోగం కూడా జరుగుతుండడం ఈ ద్వితీయశ్రేణి పౌరులను భౌతికంగా కూడా నిర్మూలించడమనే ఎడారిమత పరమోన్నత లక్ష్యాన్ని సాకారం చేసేదే అని చెప్పవచ్చు.

ఇంకా నిశబ్దంగా ఉందాం. మన ఆలయాల్లోకి, శోభాయాత్రల్లోకి ప్రవేశించిన తుపాకీ కాల్పులు మన వీధుల్లోకి ప్రవేశించినా మౌనంగా ఉందాం. మనింట్లోకి చొరబడినా రాజ్యాంగం కేవలం హిందువులకు మాత్రమే బాధ్యతగా అప్పగించిన లౌకికవాదాన్ని మన భుజస్కంధాలపై మోద్దాం. రేపటితరానికి కూడా ఈ నిర్వీర్యతను, నపుంసకత్వాన్ని వారసత్వంగా అందిద్దాం. ఐక్యతలేని హిందువులం మనం ఇంకేం చేయగలం అని ప్రతి హిందువు తన ఆత్మను ప్రశ్నించుకోవాలి. అస్తు. ■